TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 93 | గురువారం 6 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## కేంద్రమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

# కీలక అంశాలపై చర్చ



### సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ

**మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కోరారు.**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు.ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి



గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్ఎస్పీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.

---



ఖర్చు ఎవరో ఒకరు

## భరించాల్సిందే.. యూపీఐ చార్జీలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఛార్జీలు విధించే అవకాశాలపై చర్చ జరుగుతున్న వేళ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను దీర్ఘకాలం కొనసాగించాలంటే దానికి అయ్యే ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూపీఐ సేవలను ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ప్రోత్సహిస్తోందని, అందువల్ల వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు లేకుండా సేవలు అందుతున్నాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు.

2



డయల్ 112 ప్రారంభం..

## అందుబాటులోకి 18 రకాల సేవలు..

తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

2



2

భద్రతా బలగాలు సంయమనంతో

## ఉండాలి.. జెన్ జీ నిరసనలపై సుప్రీం కోర్టు

'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది.

---

నీటి విషయంలో అన్యాయం

## జరిగితే తెలంగాణ ఊరుకోదు: హరీశ్ రావు



2

ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(+=వీదీ) సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు.

---



పార్లమెంట్‌లో

## గందరగోళంపై కేంద్రం సమాలోచనలు.. ప్రత్యేక సమావేశాలకు ఛాన్స్!

వార్త 2లో

---

## భక్తుల ఫిర్యాదులతో అర్చకుడికి నోటీసులు


కొండగట్టు ఆలయ వర్గాల్లో హాట్ టాపిక్.

భక్తులతో వ్యవహార శైలిపై ఫిర్యాదులు.....గత ఫిర్యాదులపైనా విచారణకు డిమాండ్

**జగిత్యాల జిల్లా,(అన్వేషనేత్రం)మల్యాల, ఆగస్టు 05.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చోటుచేసుకున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.ఆలయంలో పనిచేస్తున్న ఓ అర్చకుడికి కార్యనిర్వహణాధికారి మెమో జారీ చేసినట్లు సమాచారం.

**భక్తుల ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు..!**




ఆలయ ప్రాంగణంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం, భక్తులతో వ్యవహరించిన తీరుపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అర్చకుడికి మెమో ఇచ్చినట్లు తెలుస్తోంది. దర్శన ఏర్పాట్ల విషయంలో ఓ భక్తుడితో అర్చకుడు దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దర్శనానికి వచ్చిన వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకపోవడంతో అక్షింతలు వేయకుండా పంపించారనే ఆరోపణలపై ఫిర్యాదు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఈఓ పంపిన అటెండర్‌తో కూడా అనుచితంగా మాట్లాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది.

**గత ఫిర్యాదులపైనా చర్చ...!**

గతంలో కూడా ఇదే అర్చకుడిపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు, అప్పటి ఈఓ హయాంలో పలు మెమోలు జారీ చేసినట్లు ఆలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే తదుపరి చర్యలపై స్పష్టత లేకపోవడంతో భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జారీ చేసిన మెమో వ్యవహారంలో పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

**సిబ్బందిపై ఒత్తిడి ఆరోపణలు...?**

ఈ వ్యవహారం బయటకు రావడంపై ఆలయ కార్యాలయ సిబ్బందిపై అర్చకుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సమాచారం బయటకు ఎలా వెళ్లిందంటూ సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం.

**ఆలయ ప్రతిష్ట కాపాడాలని భక్తుల విజ్ఞప్తి..!**

భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఇలాంటి వివాదాలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోందని భక్తులు అంటున్నారు. ఆలయ పరిపాలన పారదర్శకంగా సాగేందుకు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

---

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి

## కేంద్రం కట్టుబడి ఉంది: మోదీ

**ఢిల్లీ,**

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్స్ 370, 35(ఏ) రద్దుతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు.జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. మహిళలు, అణగారిన వర్గాలకు పూర్తిగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి నేడు. ఈ సందర్భంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు



# ఖర్చు ఎవరో ఒకరు భరించాల్సిందే.. యూపీఐ చార్జీలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఛార్జీలు విధించే అవకాశాలపై చర్చ జరుగుతున్న వేళ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను దీర్ఘకాలం కొనసాగించాలంటే దానికి అయ్యే ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూపీఐ సేవలను ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ప్రోత్సహిస్తోందని, అందువల్ల వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు లేకుండా సేవలు అందుతున్నాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు. అయితే, డిజిటల్ చెల్లింపుల మౌలిక వసతులు, సాంకేతిక నిర్వహణ, భద్రత వంటి అంశాలకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆ ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఇప్పుడే ఆ ఛార్జీల గురించి మాట్లాడడం తొందరపాటు అవుతుందన్నారు.కాగా, ఇప్పటికే పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టంలో మార్పులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. వ్యాపార సంస్థలు స్వీకరించే కొన్ని యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) విధించాలని భావిస్తోంది. అయితే తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు. రూ.2 వేల కంటే ఎక్కువ విలువైన వ్యాపార లావాదేవీలపై మాత్రమే స్వల్ప ఎమ్‌డీఆర్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. వ్యక్తుల మధ్య జరిగే సాధారణ యూపీఐ నగదు బదిలీలపై ఎలాంటి ప్రభావమూ ఉండదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# డయల్ 112 ప్రారంభం.. అందుబాటులోకి 18 రకాల సేవలు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

**డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేస్తాం..**

ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, ౧+×జజజ నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు.

**టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం..**

యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ - దీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో +ఎఖ వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

# భద్రతా బలగాలు సంయమనంతో ఉండాలి.. జెన్ జీ నిరసనలపై సుప్రీం కోర్టు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. జులై 20న 'సంసద్ చలో' మార్చ్‌లో హింసను ప్రేరేపించిన నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు తమ వాదన వినిపిస్తూ నిరసన సమయంలో హద్దుమీరిన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రమాదకరమై ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హెచ్చరించారు.అయితే, నిరసనకారుల సమస్యను 'వినడమే' బలమైన ఆయుధమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుందని కూడా సీజేఐ ధర్మాసనం హెచ్చరించింది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్రమైన ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. అయితే, ఇటువంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలనే విషయంలో పోలీసులకే అనుభవం, అవగాహన ఉంటాయని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయి దాటకుండా చూడాలని కూడా సర్వోతన్న న్యాయస్థానం సూచించింది. పిటిషనర్ల కేసును ఈ నిరసనలకు సంబంధించిన ఇతర పిటిషన్‌లతో ట్యాగ్ చేసింది.

# పార్లమెంట్‌లో గందరగోళంపై కేంద్రం సమాలోచనలు.. ప్రత్యేక సమావేశాలకు ఛాన్స్!

ఇంటర్నెట్ డెస్క్: పార్లమెంట్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు కేంద్రం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని రాహుల్ ఛాంబర్‌లో సుమారు 50 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ తదతర ముఖ్యులు పాల్గొన్నారు.

ఆ అభ్యర్థనను తిరస్కరించిన రాహుల్

ఈ భేటీలో వివాదాస్పద డీలిమిటేషన్ బిల్లు, ఫారిన్ కంట్రిబూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్(ఖీజ=ూ) సవరణ బిల్లుపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు సమాచారం. అయితే.. రిజిజు అభ్యర్థనను రాహుల్ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరంలో జరిగిన విరాళాల చోరీ ఆరోపణలపై చర్చ, అలాగే ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యకు సంబంధించి హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేసే వరకు సభలో కార్యకలాపాలను అడ్డుకుంటామని రిజిజుతో రాహుల్ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాహుల్‌తో భేటీ అనంతరం కిరణ్ రిజిజు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ సహా ఇతర విపక్ష నేతలతోనూ రిజిజు భేటీ అయ్యే అవకాశముంది. సభ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా దృష్టి సారించిన కేంద్రం.. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది.

# కేంద్రమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. కీలక అంశాలపై చర్చ



## సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కోరారు.

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్ఎస్పీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ భేటీ అయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని సీఆర్ పాటిల్‌ని కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.









# ప్రతి వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి,మొరిశెట్టి నివేదిత లక్షాది





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 05 ( అన్వేషనేత్రం ):

సూర్యాపేట పట్టణంలోని 30,19,వ వార్డులలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 30,19వ వార్డులలో కౌన్సిలర్స్ నామ అరుణ ప్రవీణ్, నిమ్మల కీర్తి లవన్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, గుణగంటి సైదులు, పిడమర్తి శంకర్, 30,19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకి ×జ×జ× బ్యాంకు నందు రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగావకాశం

జీతం : బజ్ఞ్శీ 3.8 లాక్స్ పర్ అనుమ్

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కల్లుగీత కార్మికులకు పింఛన్ నాలుగు వేలకు పెంచాలి.**

**తాటి చెట్టు మీద నుండి పడి చనిపోయిన కల్లు గీత కార్మికుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలి**

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 05 (అన్వేషనేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల కల్లు గీత కార్మికుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం ఈనెల 2న అమరవీరుల యాదిలో మహబూబాబాద్ లో ప్రారంభమైన గీతన్నల చైతన్య యాత్ర సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ లో యాత్ర బృందానికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్, పూల సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు సెంటర్, పాత బస్టాండ్ మీదుగా పురవీధులో మోకు, ముస్తాదులు, తాటి, ఈత కొమ్మలు చేత పట్టుకొని మోటారు సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి





తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోటి వరాల పథకంలో కల్లుగీత సొసైటీలకు ఇచ్చిన భూములకు ఫెన్సింగ్, నీటి సౌకర్యం కల్పించి తాటి ఈత ఖర్జూర చెట్లు పెంచాలన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ మాట్లాడుతూ నీ రాకు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించిన 25 కోట్లు, వీరి సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీరా కలెక్షన్ సెంటర్లు నందనం( యాదాద్రి భువనగిరి జిల్లా) సర్వేల్ ( నల్గొండ జిల్లా) చారుకొండ( రంగారెడ్డి జిల్లా) మునిపల్లి ( సంగారెడ్డి జిల్లా)ల లో పనులు పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రతి జిల్లాలో తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేయాలని, యువతి యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ఏజెన్సీ ఏరియాలో రుతు చేసే గీతా కార్మికులందరికీ సభ్యత్వం ఇచ్చి సొసైటీలు, టి ఎఫ్ టి లు ఏర్పాటు చేయాలన్నారు. వారందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సర్వాయిపేట, తాటికొండ, కిలాసాపురం తదితర కోటలను పర్యాటక కేంద్రాలుగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సూచించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సంగం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు, గౌని వెంకన్న, కొండం కరుణాకర్, మడ్డి అంజిబాబు, గౌని సాంబయ్య, జిల్లా నాయకులు తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, బోడపట్ల జయమ్మ, జెర్రిపోతుల కృష్ణ, గుణగంటి కృష్ణ, బట్టిపెల్లి నాగ మల్లయ్య, బోడపట్ల సుదర్శన్, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నరసయ్య, సురుగు రాజేష్ గౌడ్, గుండ గాని శ్రీను, కలగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**








**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 05 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట పట్టణంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని ప్రజలందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది కోరారు. బుధవారం పండుగ ఏర్పాట్లను పరిశీలించిన వారు మాట్లాడుతూ, బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, ఎలాంటి వేధింపులు లేదా అసభ్యకర ఘటనలు చోటుచేసుకోకుండా షీ టీమ్స్ ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. భక్తులందరూ పరస్పర సహకారంతో, ఆనందోత్సాహాల మధ్య శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పట్టణ ఎస్సై సందీప్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కోడి శిరీష శివ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ముస్కు రామచంద్రారెడ్డి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుంటి సైదులు భానురేఖ, పట్టణ కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు వల్దాసు శ్రీను (రెబల్), 25వ వార్డు కాంగ్రెస్ నాయకులు యాట వెంకటేశ్వర్లు, కోడి నాగరాజు, శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, పడిదల రవి, గుణగంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.







ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మరియు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ హౌస్ యానెక్స్‌లో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ గారిని కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణ అనుమతులు, అటవీ సంరక్షణ, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ప్రాజెక్టులతో సహా తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించారు.

# ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి విశారదన్ మహారాజు రాక





నల్లగొండ, ఆగస్టు 5 ( అన్వేషనేత్రం ప్రతినిధి ): ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ--జేఏసీ జిల్లా అధ్యక్షులు నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్, మల్గ యాదయ్యతో పాటు ధర్మ సమాజ్ పార్టీ మార్గదర్శక కమిటీ సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి, వినోద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సహకరించాలని జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది.






# ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన శరత్ చంద్ర పవార్.. లోపాల సరిదిద్దాలని అధికారులకు ఆదేశాలు**



నల్లగొండ, ఆగస్టు 5 (అన్వేషనేత్రం ప్రతినిధి): జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని రాష్ట్ర రహదారి 02, జాతీయ రహదారి 167 పరిధిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వెల్‌కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చిల్లాపురం క్రాస్ రోడ్డు, చింతపల్లి క్రాస్ రోడ్డు, జంకుతాడా రోడ్డు, మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు ప్రాంతాలను ఎస్పీ సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ప్రమాదకరంగా ఓవర్‌టేకింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, కూడళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రహదారి గుర్తులు చెరిగిపోవడం, అక్రమ పార్కింగ్, రాత్రివేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారిక మార్గాలు ఉండటం వంటి అంశాలను ఎస్పీ గుర్తించారు. ప్రమాదాల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో వేగ నియంత్రకాలు ఏర్పాటు చేయడం, పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయడం, మధ్య రేఖలు, రహదారి గుర్తులకు తిరిగి రంగులు వేయడం, శబ్ద హెచ్చరిక పట్టీలు ఏర్పాటు చేయడం, నిఘా కెమెరాలు అమర్చడం, అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాటు చేయడం, ప్రతిబింబించే హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు, క్యాట్ ఐస్ ఏర్పాటు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని కూడళ్ల వద్ద అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులు, పంచాయతీరాజ్, ట్రాఫిక్, పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదకర ప్రాంతాల్లోని లోపాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అనవసరమైన కూడళ్లు, అనధికారిక మార్గాలను సాధ్యమైనంత వరకు మూసివేయాలని, అవసరమైన చోట మాత్రమే నియంత్రిత యూ-టర్న్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదకర కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలను పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, నిర్లక్ష్యపు ఓవర్‌టేకింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో మిర్యాలగూడ ఇన్‌చార్జి డీఎస్పీ రవి, సీఐలు పి.ఎన్.డి ప్రసాద్, సోమనర్సయ్య, నాగభూషణ్, నాగరాజు, ఎస్ఐ లక్ష్మయ్య, డీటీఆర్‌బీ ఇన్‌చార్జి రిటైర్డ్ సీఐ అంజయ్య, రోడ్డు భద్రత అధికారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఎక్సైజ్, రవాణా శాఖ అధికారులు, స్థానిక ప్రజలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# స్వయంకృషి.. 35 ఏళ్ల సేవా ప్రస్థానం



మేథో వైకల్యాలున్న (ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్) వ్యక్తుల సాధికారత కోసం మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ 'స్వయంకృషి' ఈ ఏడాది తన 35 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని జరుపుకుంటోంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యాల శిక్షణ, స్వతంత్ర జీవన నైపుణ్యాల అభివృద్ధి వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా మేథో వైకల్యాలున్న వారికి అండగా నిలుస్తూ దేశంలోనే ఆదర్శ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ రంగంలో ప్రముఖ నిపుణురాలిగా పేరొందిన మంజుల కల్యాణ్ 1991లో ఈ సంస్థను స్థాపించారు. ప్రత్యేక అవసరాలున్న ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు, వ్యక్తిగత అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో 'స్వయంకృషి' తన ప్రయాణాన్ని ప్రారంభించింది. మేథో వైకల్యాలున్న వారి సంక్షేమంతోపాటు మహిళల సాధికారతకు కూడా మంజుల కల్యాణ్ విశేషంగా కృషి చేస్తున్నారు. సంస్థలోనే కాకుండా ఇతర రంగాల్లోనూ అనేక మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. , సమాజంలో వారిని భాగస్వాములుగా తీర్చిదిద్దడం వంటి అంశాల్లో 'స్వయంకృషి' దేశం లో ముందంజలో నిలిచింది. ముఖ్యంగా 'గ్రూప్ హోమ్స్' భావనను భారత్‌లో ప్రోత్సహించడంలో, తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లో సమ్మిళిత సమాజం (ఇన్‌క్లూజన్) కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. 18 ఏళ్లు దాటిన మేథో వైకల్యాలున్న బాలికల కోసం పాఠశాల, వసతి గృహాన్ని నిర్వహిస్తున్న ఈ సంస్థ, ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధంతో ప్రత్యేక విద్యలో బిఎడ్ కోర్సును కూడా అందిస్తోంది. త్వరలోనే మాస్టర్స్ కోర్సును ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈశాన్యం మునక ఇక్కడ నుంచి బిఎడ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో చాలా మంది విదేశాల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. మేథో వైకల్యాలున్న వారి సంక్షేమం కోసం చేసిన విశేష సేవలకు గాను సంస్థ వ్యవస్థాపకురాలు మంజుల కల్యాణ్ అనేక జాతీయ పురస్కారాలను అందుకున్నారు. ముఖ్యంగా 1991లోనే 'గ్రూప్ హోమ్స్' భావనను ప్రవేశపెట్టి దేశంలో వినూత్న పునరావాస విధానానికి శ్రీకారం చుట్టారు. అనంతరం 2007లో భారత ప్రభుత్వం 'ఇన్‌క్లూజన్ యాక్ట్' ద్వారా ఈ భావనకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చింది. ఈ వినూత్న సేవలకు గుర్తింపుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చేతుల మీదుగా 'దివ్యాంగుల సంక్షేమానికి జాతీయ పురస్కారం' అందుకున్నారు. అలాగే 2018లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చేతుల మీదుగా 'ఉత్తమ వ్యక్తిగత నిపుణురాలు' జాతీయ పురస్కారాన్ని స్వీకరించారు. ప్రత్యేక విద్యలో బిఎడ్ కోర్సు కోసం రెండు పుస్తకాలను రచించిన మంజుల కల్యాణ్, యూనిసెఫ్ ఆర్థిక సహకారంతో రూపొందించిన అభ్యాస వైకల్యాలపై నాలుగు శిక్షణ మాన్యువల్లకు సహ రచయితగా కూడా వ్యవహరించారు. 'స్వయంకృషి' తన కార్యకలాపాలను జవహర్‌నగర్‌లోని చెన్నాపూర్‌లో ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోని నూతన ప్రాంగణానికి మార్చింది. ఈ క్యాంపస్‌లో మేథో వైకల్యాలున్న పిల్లల కోసం తరగతి గదులు, సుమారు 70 మంది బాలికలకు ప్రత్యేక వసతి గృహం, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ విభాగాలు, రోజూ సుమారు 150 మందికి ఆహారం అందించే విశాలమైన వంటశాల, భోజనశాల, ప్రత్యేక విద్యలో బిఎడ్ కళాశాలతోపాటు త్వరలో ప్రారంభం కానున్న ఎంఎడ్ కోర్సుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి. ఈ సంస్థలో సుమారు 70 మంది సిబ్బంది పనిచేస్తుండగా, వారిలో ఎక్కువ మంది సమీప గ్రామాలకు చెందిన మహిళలే. వివిధ విభాగాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. 35 ఏళ్ల సేవా ప్రయాణంలో 'స్వయంకృషి' వివిధ స్థాయిల మేథో వైకల్యాలున్న 250 మందికి పైగా జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. వసతి గృహంలో ఉంటున్న బాలికలకు 24 గంటలపాటు సంరక్షణ, సహాయ సేవలను అందిస్తోంది. దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త, ఎన్‌టిపిసి, ఎల్‌ఐసి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బిహెచ్), పలువురు దాతలు, స్థానిక ప్రజల సహకారంతో ఈ భవనాలు ఒక్కో ఇటుక పేర్చుకుంటూ నిర్మించారు. 'స్వయంకృషి'లో శిక్షణ పొందిన మేథో వైకల్యాలున్న విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లోనూ విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. గతంలో నిర్వహించిన ప్రత్యేక పిల్లల జాతీయ ఒలింపిక్స్‌లో ఈ సంస్థ విద్యార్థులు నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలోనూ సంస్థ విద్యార్థులు దేశానికి కీర్తి తెచ్చారు. గ్రీస్‌లో జరిగిన స్పెషల్ ఒలింపిక్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో అమ్మి, గాయత్రి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఇందులో అమ్మి కాంస్య పతకం, గాయత్రి రజత పతకం సాధించారు. అలాగే ఆస్ట్రేలియాలో జరిగిన స్పెషల్ ఒలింపిక్స్‌లో బోచ్చే క్రీడలో భారత తరఫున పోటీ పడిన అక్షర కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఉపాధి కల్పనలోనూ 'స్వయంకృషి' విశేష ఫలితాలు సాధిస్తోంది. సంస్థలో శిక్షణ పొందిన మేథో వైకల్యాలున్న పది మంది యువతులు రత్నదీప్ సూపర్‌మార్కెట్ శ్రేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. వస్తువుల తూకం వేయడం, సీలింగ్, బార్‌కోడింగ్, పరిశుభ్రత నిర్వహణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ సహోద్యోగుల ప్రశంసలు అందుకుంటున్నారు. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు టెక్ ట్రెండ్స్ తెలంగాణ సమాచారం సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులు తయారు చేసిన వస్త్ర సంచులకు విదేశాల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఒక్క ఏడాదిలోనే 450 క్లాత్ బ్యాగ్‌లను అమెరికాకు ఎగుమతి చేశారు. విదేశీ సంస్థలతోపాటు కార్పొరేట్ సంస్థల నుంచి కూడా నిరంతరం ఆర్డర్లు అందుతున్నాయి.







# దేశవ్యాప్తంగా ఏపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

**దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!**

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

### నవంబర్ 10 నుంచి ప్రారంభం




న్యూఢిల్లీ :

ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

# రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.



ఈ సీట్లో కూర్చొని నేను రాసేది కేవలం ప్రిస్క్రిప్షన్ మాత్రమే కాదు. మీ నొప్పిలేని రేపటి ప్రయాణానికి ఒక భరోసా!
మీ
డాక్టర్. మాచర్ల జగ్జీవన్ రామ్
ఫిజియోథెరపిస్ట్

## తుంగతుర్తి కేజీబీవీకి కొత్త వసతులు... రూ.35.71 లక్షల పనులకు శంకుస్థాపన









**నల్లగొండ, ఆగస్టు 5 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో అదనపు మౌలిక వసతుల కల్పనకు మరో ముందడుగు పడింది. నాబార్డ్ గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) కింద రూ.35.71 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ గోడతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో విద్యార్థినులకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యుడు మందుల శ్యామ్యూల్ ఆధ్వర్యంలో విద్య, మౌలిక సదుపాయాలు, గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.



## సురక్షా కా తిరంగా'తో సైబర్ భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం

### సైబర్ నేరాల నుంచి అప్రమత్తతే రక్షణ: ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, ఆగస్టు 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల తొలి బుధవారం నిర్వహించే 'సైబర్ జాగృతి దివస్' కార్యక్రమంలో భాగంగా 'సురక్షా కా తిరంగా -- స్టే అలర్ట్, స్టే అవేర్, స్టే సైబర్ సేఫ్' సందేశంతో నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించింది. నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా ఉండటంతో సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. సాధారణ దొంగతనాల కంటే సైబర్ మోసాల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. గత ఏడాది దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు సైబర్








మోసాల రూపంలో ప్రజలు కోల్పోయారని గుర్తుచేశారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంత ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, షేర్ మార్కెట్ వ్యాపార అనువర్తనాలు, కొరియర్ మోసాలు, రుణాల పేరుతో మోసాలు, త్వరిత స్పందన సంకేతం (క్యూఆర్ కోడ్) మోసాలు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు, 'డిజిటల్ అరెస్టు' పేరుతో భయపెట్టి డబ్బులు దోచుకునే ఘటనలు ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. ఈ నెల మొత్తం పెట్టుబడి మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించే సంస్థల మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా, అధికారిక వెబ్‌సైట్, అనువర్తనం (యాప్) అసలుదేనా, ఆర్థిక నియంత్రణ సంస్థల అనుమతులు ఉన్నాయా అనే అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. వ్యాపార అనువర్తనాల్లో కనిపించే కృత్రిమ లాభాలను చూసి మరింత డబ్బు పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని, ప్రభుత్వ ఉద్యోగాలు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకుని ఇవ్వబడవని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో కనిపించే ఆకర్షణీయ ప్రకటనలు, ఉద్యోగాల పేరుతో వచ్చే సందేశాలు, లాటరీలు, బహుమతులు, నగదు తిరిగి చెల్లింపు ఆఫర్లు, ఆన్‌లైన్ రుణాలు, వినియోగదారుల సేవా కేంద్రం పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'డిజిటల్ అరెస్టు' పేరుతో వీడియో కాల్స్ చేసి తాము పోలీసులు, సీబీఐ, ఈడీ లేదా న్యాయస్థాన అధికారులమంటూ బెదిరించే వారిని నమ్మవద్దన్నారు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్టు చేయరని స్పష్టం చేశారు. అలాంటి కాల్స్ వచ్చిన వెంటనే వాటిని నిలిపివేసి సమీప పోలీసు స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. తెలియని లింకులను తెరవకూడదని, అనుమానాస్పద అనువర్తనాలను డౌన్‌లోడ్ చేయవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఒకసారి వినియోగించే సంకేత సంఖ్య (ఓటీపీ), యూపీఐ పిన్, సంకేతపదాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా 1930 సైబర్ సహాయ కేంద్రానికి ఫోన్ చేసి, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. వేగంగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి విద్యార్థి తన కుటుంబం, గ్రామం, సమాజంలో కనీసం పది మందికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. అనంతరం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించి, దేశవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ నేరాల తీరు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. పోలీసు కళాబృందం సందేశాత్మక ప్రదర్శనతో సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం కల్పించింది. కార్యక్రమం ముగింపులో 'సురక్షా కా తిరంగా' పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, నల్గొండ రెండో పట్టణ సీఐ ఆదిరెడ్డి, ప్రత్యేక విభాగం సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, రెండో పట్టణ ఎస్ఐ సైదా బాబు, వివిధ విద్యాసంస్థలకు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అండర్-16 క్రికెట్ లీగ్ ప్రారంభం.. యువ ప్రతిభకు ప్రోత్సాహం.. బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 5 (అన్వేషనేత్రం ప్రతినిధి): క్రీడా రంగంలో యువత రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేకల అభినవ్ క్రికెట్ మైదానంలో బుధవారం నిర్వహించిన అండర్-16 క్రికెట్ లీగ్ పోటీలను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ క్రికెటర్లలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో లీగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అక్బర్, సంఘం సభ్యుడు షఫీయుద్దీన్ తదితరులు హాజరై క్రీడాకారులను అభినందించారు. అండర్-16 లీగ్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని, యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రదర్శించేందుకు ఇవి చక్కని వేదికలుగా నిలుస్తాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

### వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి






### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 05 ( అన్వేషనేత్రం):**

వార్డు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో కౌన్సిలర్ నిమ్మల కీర్తి లవన్ గౌడ్ ఆధ్వర్యంలో, ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సమాజ సేవా దృక్పథంతో ఈ శిబిరాన్ని నిర్వహించిన కౌన్సిలర్ షేక్ జహీర్ ని, ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా ను ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పుల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, గుణగంటి సైదులు 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు దూరంగా.. బంగారు భవిష్యత్తుకు చేరువగా జిల్లా కలెక్టర్ పిలుపు







**నల్లగొండ, ఆగష్టు 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు, యువత, విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మంగళవారం నషా ముక్త్ భారత్, మిషన్ స్పందన్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), జాతీయ కేడెట్ దళం (ఎన్‌సీసీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్య వ్యసన విముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలానుగుణంగా పిల్లల ఆటపాటలతో పాటు వ్యసనాల స్వరూపం కూడా మారుతోందన్నారు. ఒకప్పుడు మద్యం, పొగాకు ఉత్పత్తులకే పరిమితమైన వ్యసనాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, డిజిటల్ పరికరాలు, మాదకద్రవ్యాల వరకు విస్తరించాయని చెప్పారు. గతంలో ధనికులకు మాత్రమే అందుబాటులో ఉన్న మాదకద్రవ్యాలు నేడు గ్రామీణ ప్రాంతాల వరకు చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ పరిస్థితిని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. గత మే నెలలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత తరం పూర్తిగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్షణిక ఆనందం కోసం అలవాటు చేసుకుంటే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. అలాంటి అలవాటు చివరికి ఏకాంత జీవనానికి దారితీస్తుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాలో ఎవరైనా పాల్గొంటే మాదకద్రవ్యాలు, మానసిక ప్రభావం కలిగించే పదార్థాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా లేదా బలవంతం చేసినా వెంటనే 1908 టోల్‌ఫ్రీ సంఖ్యకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో ఇప్పటికే 97 మాదకద్రవ్యాల కేసులు నమోదైనట్లు తెలిపారు. 2047లో భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలంటే యువత మాదకద్రవ్యాల వంటి దురలవాట్లను పూర్తిగా విడనాడాలని సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాలతో పాటు సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థను అభినందించారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధక పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ రమేష్ విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నల్లగొండ ఇన్‌చార్జి రాజయోగి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన మాదకద్రవ్య రహిత, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో భాగంగానే ఈ మహా ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పది కోట్ల మంది యువతతో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించడమే లక్ష్యమన్నారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. మొబైల్‌ఫోన్ వ్యసనం కూడా అత్యంత ప్రమాదకరమని, మరుగుదొడ్డి కంటే మొబైల్ తెరపై 18 శాతం ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిద్రలేమి, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఆగస్టు 6 నుంచి 20 వరకు దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులు మాదకద్రవ్య వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. రాహుల్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, క్యాడెట్లు, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో రూ.25 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన

**నల్లగొండ, ఆగష్టు 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

దేవరకొండ మండలం గొల్లపల్లి గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వీబీ--గ్రామ్‌జీ నిధుల కింద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ





భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం, రూ.5 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ రహదారి నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామంలోని రహదారులు, తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల తదితర సమస్యలపై ఆరా తీశారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, స్థానిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సమన్వయకర్త ఎంఏ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గండు రవి, ఉపసర్పంచ్ దొంతినేని జానకిరామారావు, సర్పంచుల వేదిక అధ్యక్షుడు కొర్ర రాంసింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, తాటికోల్ సర్పంచ్ చల్లమల విజయ్, పరిసర గ్రామాల సర్పంచులు, జూలూరు గిరి, సహకార బ్యాంకు డైరెక్టర్ గౌని సత్యనారాయణ, సీనియర్ నాయకులు దొంతినేని వెంకటరమణ, వైఎస్ కర్నాకర్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కలిగిన చిన్న పత్రికల ప్రతినిధులపై డీపీఆర్‌వో విచిత్ర ప్రవర్తన

## ఇన్ఫర్మేషన్ కోసం గ్రూపులో యాడ్ చేసేందుకు విజ్ఞప్తి విలేకరులు చెప్పే విషయాన్ని వినిపించుకోకుండా కారు ఎక్కి వెళ్లిపోయిన వైనం

**అన్వేషనేత్రం,మిర్యాలగూడ :**

ప్రజాస్వామిక పాలనలో భాగమై ఫోర్త్ పిల్లర్ గా ఉన్న పత్రికా రంగ గౌరవం ప్రశ్నార్థకంగా మారింది. పెద్ద చిన్న పత్రికల, వార మాస పత్రికల వరకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజలకు ఎంతో సమాచారం చేరవేస్తున్నాయి. పెద్ద పత్రికల్లో చేసిన అనుభవంతో చాలామంది సీనియర్ జర్నలిస్టులు చిన్న, వీక్లీ మాస పత్రికలను నడిపిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టులతో పాటు కొత్తగా వచ్చేవారు సైతం చిన్న పత్రికల్లో పని చేస్తూ ప్రజా సమస్యల




పరిష్కారంలో ముందుంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వంతోపాటు గత ప్రభుత్వాలు సైతం వారి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు అన్ని పత్రికలను ఆదరించిన పరిస్థితి ఉన్నది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాలో పోస్ట్ అవుతూ వైరల్ గా మారిన సంఘటల పైన్నే స్పందిస్తున్న పరిస్థితి అందరికీ తెలిసిందే. ఫేస్ బుక్ నుంచి ఇతర సోషల్ మీడియా ప్లాట్స్ ఫామ్ వేదికగా... ప్రజలను చైతన్య పరుస్తూ సమాచారం చేరవేస్తున్నది తెలిసిందే. ఇటీవల ఇంకుడు గుంతల ఏర్పాటు, ఇతర కీలకమైన కార్యక్రమాలపై సోషల్ మీడియాలోనూ ప్రచారం చేసిన పరిస్థితి ఉంది. ప్రజలకు చేరువగా ఉండే మీడియా ప్రతినిధుల పట్ల.. డి పి ఆర్ ఓ అభ్యంతరకర ప్రవర్తన ప్రస్తుత డిజిటల్ యుగంలో ... సైబర్ నేరాల నుంచి గంజాయి, ఇతర అంశాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు పెద్ద, చిన్న పత్రికలు, వీక్లీ, మాసపత్రికలు కూడా అత్యంత అవసరమే. అయితే ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత దగ్గర చేసే క్రమంలో తమ కార్యక్రమాల వివరాలను అప్డేట్ చేసేందుకు నిర్వహిస్తున్న గ్రూపులో తమను చేర్చాలని నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన పలువురు చిన్న పత్రికల ప్రతినిధులు ఒక ముఖ్యమైన కార్యక్రమానికి వచ్చినటువంటి నల్గొండ జిల్లా డిపిఆర్ఓ ను విజ్ఞప్తి చేశారు. మీ పత్రికలు రావటం లేదని... ఎంతోమంది సీనియర్ జర్నలిస్టు లు గా ఉన్నటువంటి వారి పట్ల అవహేళనగా మాట్లాడినట్లు సమాచారం. కొన్నేళ్ల నుంచి ప్రజలకు రాజకీయ నాయకులకు అధికార యంత్రంగానికి చేరువుగా ఉంటూ వార్తల సేకరణలో భాగంగా తమకు సమాచారాన్ని ఇవ్వాలని డిపిఆర్ఓ ను కోరితే తిరస్కరించడంపై సీనియర్ జర్నలిస్టుల తో పాటు కొత్తగా వచ్చిన వారు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపిఆర్ఓ తన వైఖరి మార్చుకోవాలని కోరారు. ఎలాంటి లాభపేక్ష లేకుండా కేవలం ప్రజలకు చేరువయే మార్గం మీడియా ద్వారా ఉండటంతోనే ఈ వృత్తిలోకి వచ్చామని ... సమస్యల పరిష్కారం లభిస్తే వృత్తిపైన సంతృప్తి మినహా మరి ఏమీ ఆశించన మీడియా ప్రతినిధుల పట్ల డిపిఆర్ఓ వ్యవహరించిన విధానం తగదని సీనియర్, జూనియర్ జర్నలిస్టులు వాపోయారు.

# రేపు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**నల్గొండ, ఆగస్టు 5 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆగస్టు 6న ఉదయం 10 గంటలకు నల్గొండ నగరపాలక సంస్థ కార్యాలయంలో నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉపమేయర్, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు. అలాగే ముద్రిత, దృశ్య మాధ్యమాల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై వార్తా కవరేజీ అందించాలని విజ్ఞప్తి చేశారు.



# బోనాల పండుగ సందర్భంగా తొర్రూరు పట్టణంలో బోనమెత్తిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు..

బోనాల పండుగ సందర్భంగా తొర్రూరు పట్టణంలో వైభవంగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవాల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని ఆమె ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రజాసేవతో ముందుకు సాగాలని, పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రజల విశ్వాసాలను, ఆధ్యాత్మిక భావాలను ప్రతిబింబించే మహత్తర పండుగ అని అన్నారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవారి కృపతో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతులు, మహిళా సంక్షేమం, యువత ఉపాధి వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ, నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, సీనియర్ నాయకులు డా, సోమేశ్వర రావు, గంజి విజయ్ పాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మేకల కుమార్, యువజన నాయకులు రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, మాజీ వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, మహిళలు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# మార్పు కావాలంటే... యువ నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి




మాటలతో కాదు... సేవతో గుర్తింపు.
ప్రజల కోసం పుట్టిన అడుగు... ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడు.
మన గుత్తా అమిత్ అన్న.
ప్రజా సేవే లక్ష్యం... ప్రజల విశ్వాసమే బలం.

# భూభారతి పోర్టల్ కు భారీ సాంకేతిక సంస్కరణలు




.డబుల్ రిజిస్ట్రేషన్లు, భూ అక్రమాలకు చెక్..
బ్లాక్ చైన్ తో భూ రికార్డులకు మరింత భద్రత.
ఒకే ప్లాట్ ఫామ్ లో భూ రిజిస్ట్రేషన్ సేవలు.
.ప్రభుత్వ ఉద్యోగులతోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సైబర్ నేరాలు, పై అవగాహన

మణుగూరు, ఆగస్టు 5 (అన్వేషణేత్రం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు డీఎస్పీ వంగ రవీంద్ర రెడ్డి సూచించారు. మణుగూరు పట్టణంలోని వాసంతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, ఆధార్ వివరాలు, లింకులు, క్యూఆర్ కోడ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆకర్షణీయమైన బహుమతులు, ఉద్యోగాలు, రుణాలు, పెట్టుబడుల పేరుతో వచ్చే సందేశాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. మహిళలు, యువత, విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా



వినియోగిస్తూ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని వివరించారు. అనంతరం సీఐ నాగబాబు మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపడం, ట్రాఫిక్ సిగ్నల్లను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతాయని పేర్కొన్నారు. మహిళలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండడంతో పాటు అనుమానాస్పద సంఘటనలు, వేధింపులు, సైబర్ మోసాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందిస్తోందని, ప్రజలు కూడా పోలీసులతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు సైబర్ భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అధికారులు ఇచ్చిన సూచనలను ఆసక్తిగా విన్నారు. తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించడం వల్ల మహిళల్లో చైతన్యం పెరిగి నేరాలను నివారించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పోలీసు శాఖ అధికారులు, వాసంతి క్రియేషన్స్ ప్రతినిధులు, మహిళలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

### సురక్ష కా తిరంగా--సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే ఫిర్యాదు చేయండి,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో

కొత్తగూడెం, ఆగస్టు 5 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి








కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, స్టాక్ బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల వినియోగం వంటి మోసాలపై ఉదాహరణలతో అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు, ఉద్యోగ అవకాశాలు, సినిమా అవకాశాలు, తక్కువ వడ్డీ రుణాల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, ఓటీపీలు, కేవైసీ అప్‌డేట్, రివార్డులు, లోన్‌ల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా విశ్వసించవద్దన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, సకాలంలో స్పందిస్తే నష్టపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అలాగే రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, సైబర్ సెల్ పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు ఘన సన్మానం

### గౌరవ డాక్టరేట్ సాధించిన వ్యవసాయ విస్తరణ అధికారికి విశ్రాంత అధికారుల అభినందనలు

మణుగూరు, ఆగస్టు 5 (అన్వేషణేత్రం):





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాజ సేవతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేసి ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ఘన సన్మానం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించిన సేవలు, సామాజిక బాధ్యతతో చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను గుర్తించిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఇటీవల డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారులు, డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు లభించిన ఈ గౌరవం వ్యవసాయ శాఖకే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన సేవాస్ఫూర్తి, రైతుల పట్ల అంకితభావం, సమాజాభివృద్ధికి చేస్తున్న కృషి యువ అధికారులకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామ మనోహర్, భద్రయ్య, సత్యనారాయణ, వెంకటరత్నం నాయుడు, గురవయ్యతో పాటు పలువురు విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని డాక్టర్ కొమరం లక్ష్మణరావును శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాసపు గోరింటాకు సంబరాలు.

### గోరింటాకు ఔషధ గుణాలపై విద్యార్థినులకు అవగాహన.



జగిత్యాల పట్టణం, (అన్వేషనేత్రం),ఆగస్టు 5

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో జాతీయ సేవా పథకం,ఆరోగ్య సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసపు గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కళాశాల ఆవరణలోని గోరింటాకు మొక్కల నుంచి ఆకులను సేకరించి,వాటిని సంప్రదాయ పద్ధతిలో నూరి తమ చేతులకు అలంకరించుకున్నారు. అనంతరం ఆరోగ్య సంఘం సమన్వయకర్త నీరజ గోరింటాకు ఔషధ గుణాల గురించి విద్యార్థినులకు వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో గోరింటాకును చేతులకు పెట్టుకోవడం వల్ల వివిధ రకాల చర్మవ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాధ్యతల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చంద్రయ్య, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ సంగీతారాణి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సుజాత, ఆరోగ్య సంఘం సమన్వయకర్త నీరజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్క్‌కు కేంద్రం వెంటనే ఆమోదించాలి: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### రూల్-377 కింద లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

### ఉపాధి కల్పించే ప్రాజెక్టు ఆమోదాన్ని వేగవంతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి



జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రతిపాదించిన మెగా లెదర్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. బుధవారం లోక్‌సభలో రూల్-377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండడంతో ఉపాధి కల్పనకు దోహదపడే కీలక ప్రాజెక్టు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రభుత్వ గుర్తించిన 120 ఎకరాల్లో తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ (టీఎస్ఎల్ఐపీసీఓ) ఆధ్వర్యంలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థాల లభ్యతతో పాటు ఎఫ్‌డీడీఐ, నిఫ్ట్, గిల్ట్ వంటి సంస్థల సహకారం కూడా అందుబాటులో ఉందని వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ కేంద్రం నుంచి ఆమోదం రాకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదన్నారు. ఉపాధి కల్పనకు దోహదపడే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, జౌళి శాఖను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## ఆగస్టు 12న డెకరేషన్ ఒ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ఎన్నికలు

### మణుగూరులో ఆత్మీయ సమావేశం

### సభ్యులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

మణుగూరు, ఆగస్టు 5 (అన్వేషనేత్రం) మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం




మండలాల డెకరేషన్ ఒ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం బుధవారం విజయవంతంగా జరిగింది. సమావేశంలో సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఈ నెల 12వ తేదీన అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలను నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ తప్పనిసరిగా ఎన్నికలకు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో బంగారుబాబు, వజ్జ నరేష్, ఉమా మాస్టర్, మోహన్‌రావు, మడకం వెంకట్, గోపాల్, విష్ణు, వడ్డే శంకర్, ఉపేందర్, గుడ్ల సతీష్, జానంపేట శ్రీను, సంపత్, నాగరాజు, రవి, అమర్, రంజిత్, లక్ష్మణ్‌తో పాటు మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన డెకరేషన్ ఓనర్లు, వర్కర్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈ రోజు అనగా 05-08-2026 బుధవారం సూర్యాపేట ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మన యూనియన్ సీనియర్ టెక్నీషియన్ అన్న శ్రీ దొనకొండ. సైదులు గారి పెద్దమ్మ,లక్ష్మమ్మ గారు తీవ్రమైన రక్త హీనతతో బాధపడుతున్నారని, దీం(దీూాాణ) అత్యవసరమణి మన యూనియన్ సీనియర్ టెక్నీషియన్ దొనకొండ. సైదులు గారు చెప్పిన వెంటనే వెళ్లి రక్తదానం చేసిన సూర్యాపేట ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం




# అడ్డగూడూర్ గ్రామ ప్రజలకు శుభవార్త...

అడ్డగూడూర్ గ్రామ సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ నార్కట్ పల్లి వారిచే ఉచిత వైద్య శిబిరం.....

తేది : 06:08-2026 గురువారం లిరోజున ఉదయం 9:30గంటలకు మన అడ్డగూడూర్ గ్రామ పంచాయతీ దగ్గరకు లిడాక్టర్లు వస్తున్నారు

1. +వఆవతీఖ్రీ ఎవఎఆఎఆఅవ.(షుగర్, బీపీ)
2. ాతీష్ప్రశీజుఖువఎఆఎ ( లిబొక్కల డాక్టరు).
3. ాజూఫ్త్రష్మఖ్రీఎశీశ్రీశీస్త్రఎ ( లికంటి డాక్టరు)
4. లి+వఆవతీఖ్రీ ఒబతీస్త్రవతీఎ(నరాల డాక్టరు)



వస్తున్నారు.లి కావున షుగర్, బీపీ, మోకాళ్ళ నొప్పులు, వెన్నెముక ప్రాబ్లం, హైడ్రోసిల్, హెర్నియా, కంటి చూపు సమస్యలు ,దగ్గు దమ్ము, ఆయాసం, డెంగు జ్వరం,గర్భసంచి ఆపరేషన్, తెల్ల మైల,పిల్లలు కాకుండా ఆపరేషన్ మరియు అన్నిరకాల. ఇబ్బందులకు చూడబడును కావున మన గ్రామప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరు ...

మురళీ కృష్ణ లిమేనేజర్ కామినేని ఆసుపత్రి నార్కట్ పల్లి

అడ్డగూడూర్ సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్ 9989427321

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

## మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం

## భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతృత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు–18, యు–20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయస్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.




# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5–0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది.ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5–0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.

# 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికారికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది.ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ప్రతీ గ్రూప్‌లో 6 జట్లు ఉంటాయి. తమ గ్రూప్‌లో ఇతర జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. ఇలా లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతీ గ్రూప్ నుంచి టాప్ –3 టీమ్స్.. అలాగే రెండు గ్రూప్‌ల్లో కలిపి మెరుగైన ప్రదర్శన కనబర్చి మరో జట్టు సూపర్–7 దశకు అర్హత సాధిస్తోంది. సూపర్ 7లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



9న మహేశ్ బాబు పుట్టిన రోజు

# టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్)ంయుక్తంగా అత్యంత భారీ బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.



# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్

## 9న మహేశ్ బాబు పుట్టిన రోజు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని చూస్తున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్తుందనే అంచనా

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434